క్లుప్తంగా

ఎన్నికల నిర్వహణకు సహకరించాలి



మాట్లాడుతున్న ఆర్డీవో హనుమానాయక్

రామగిరి: రానున్న అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని మంథని ఆర్డీవో హనుమా నాయక్ కోరారు. బుధవారం జేఎన్టీయూ కళాశాలలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని 288 పోలింగ్ కేంద్రాలకు బూత్ లెవల్ ఏజెంట్లను ఒక్కొక్క బూత్‌కు ఒక్కో ఏజెంట్‌ను ఆయా పార్టీల నుంచి నియమించుకోవాలన్నారు. ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో శాంతియుతంగా ఎన్నికల నిర్వహణకు అందరూ సహకరించాలని కోరారు. ఏమైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.

హైమాస్ట్ లైట్ల ఏర్పాటుకు హామీ

జూలపల్లి: మండల కేంద్రంలోని కురుమ సంక్షేమ సంఘం సభ్యులు బుధవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్‌ను కలిసి కురుమవాడలో హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రఘువీర్‌సింగ్ మాట్లాడుతూ త్వరలోనే హైమాస్ట్ లైట్లను మంజూరుకు తనవంతు సహకారం అందిస్తానని, నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. కురుమ సంఘం నాయకులు చుక్క మల్లేశం, మారం ఐలయ్య, ఎగుర్ల రవి, పోచాలు, బీరయ్య, పొట్టాల అశోక్, మారం రవి, గుంటి బీరయ్య, జంగం స్వామి ఉన్నారు.

పండ్ల మొక్కల పంపిణీ


పండ్ల మొక్కలతో విద్యార్థులు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని గాయత్రీ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులకు ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని బుధవారం 300 పూల మొక్కలు, పండ్ల మొక్కలు పంపిణీ చేశారు. విద్యార్థులు పర్యావరణంపై అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ రాజ్‌కుమార్, అల్లెంకి శ్రీనివాస్ అన్నారు. ప్రిన్సిపాల్ రవీందర్, ఆర్‌ఐ నవీన్ రావు పాల్గొన్నారు.

రైతుల అభ్యున్నతికే సహకార సంఘాలు


మాట్లాడుతున్న విజయభాస్కర్‌రెడ్డి

ఎలిగేడు: రైతుల అభ్యున్నతికే సహకార సంఘాలు పనిచేస్తున్నాయని ఎలిగేడు సింగిల్‌విండో చైర్మన్ గోపు విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎలిగేడు ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో సంఘం మహాజన సభ విండో చైర్మన్ అధ్యక్షతన జరిగింది. సంఘం ఆవరణలో సీఎస్‌సీ సెంటర్‌ను ప్రారంభించారు. జెడ్పీ వైస్‌చైర్‌పర్సన్ మండిగ రేణుక, సీఈవో విక్రమ్, సహకార సంఘం పరిధిలోని సర్పంచులు, ఎంపీటీసీలు, డైరెక్టర్లు, రైతు సమన్వయసమితి సభ్యులు పాల్గొన్నారు.

ఎస్సైకి సన్మానం


ఎస్సైని సన్మానిస్తున్న నిర్వాహకులు

ఓదెల: మండలంలోని గోపరపల్లెలో పొత్కపల్లి ఎస్సై నూతి శ్రీధర్‌ను గణేశ్ నిర్వాహకులు బుధవారం సన్మానించారు. మాజీ సర్పంచ్ తుంగాని సాయిలు, బీఆర్‌ఎస్ నాయకులు కాశవేని నరేశ్, కాశవేని చేరాలు పాల్గొన్నారు.

గణపతి మండపం వద్ద హోమం



సుల్తానాబాద్: గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం గణపతి హోమం నిర్వహించారు. మండల కేంద్రంలోని పలు మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించడమే కాకుండా అన్నదానం నిర్వహించారు.

విఘ్నేశ్వరునికి వీడ్కోలు

జిల్లావ్యాప్తంగా కొలువైన వినాయకులను బుధవారం నిమజ్జనానికి తరలించారు. శోభాయాత్రలో మహిళల కోలాటం, యువకుల నృత్యాల మధ్య వినాయకుడిని గోదావరి తీరానికి తరలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. - సాక్షి నెట్‌వర్క్


రామగుండం: నిమజ్జనానికి గణపయ్య


సుల్తానాబాద్‌లోని పాత జెండా వద్ద శివాలయంలో..


ధర్మారం: కోలాటం ఆడుతున్న మహిళలు


రామగుండం: లడ్డూను దక్కించుకున్న దాత వెంకటస్వామి


జూలపల్లి: నిమజ్జనానికి తరలుతున్న విఘ్నేశ్వరుడు


పాలకుర్తి: నిమజ్జనానికి గణనాథుడు


ఫర్టిలైజర్‌సిటీ: బైక్‌పై నిమజ్జనానికి..


ముత్తారం: లక్కారంలో ఊరేగింపు


రామగిరి: ఊరేగింపులో మహిళల కోలాటం


కోల్‌సిటీ: వేషధారణలో చిన్నారులు


కాల్వశ్రీరాంపూర్ పెగడపల్లిలో..


ఓదెల: బాయమ్మపల్లెలో..


యైటింక్లయిన్‌కాలనీ: ఆర్జీ–2 జీఎం సూర్యనారాయణ


గోదావరిఖనిటౌన్: ప్రధాన చౌరస్తాలో..


సుల్తానాబాద్‌రూరల్: సుద్దాలలో..


గోదావరిఖనిటౌన్: అడ్డగుంటలో..

నిమజ్జనం ఏర్పాట్లు పర్యవేక్షణ


గోదావరి వద్ద తహసీల్దార్, జెడ్పీటీసీ

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని గోదావరినది వద్ద బుధవారం గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను అంతర్గాం తహసీల్దార్ పనగంటి రామ్మోహన్‌రావు, జెడ్పీటీసీ ఆముల నారాయణ, ఎస్సై బోగె సంతోష్‌కుమార్ తదితరులు పర్యవేక్షించారు. కాగా గోదావరినదిలో వరద నీటి స్థితిగతులను పరిశీలించిన అధికారులు క్రేన్ కొక్కికి విగ్రహాన్ని తగిలించి క్రేన్ సాయంతోనే విగ్రహాలను నిమజ్జనం చేయాలని నిర్ణయించారు. భక్తులను వరదనీటి ప్రాంతానికి అనుమతించడం లేదు. నది ఒడ్డున ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా మండల వైద్యాధికారి డాక్టర్ ఉదయ్‌కుమార్ నేతృత్వంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.

ప్రభుత్వాసుపత్రి కార్మికుల వేతనాలు చెల్లించండి


వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

మంథని: మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, సెక్యూరిటీ గార్డుల ఐదునెలల వేతనాలు వెంటనే చెల్లించాలని ఆస్పత్రి ఎదుట కార్మికులు ధర్నా నిర్వహించారు. బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ కంది శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. 5నెలల నుంచి వేతనాలు చెల్లించకుంటే కార్మికులు కుటుంబాలను ఎలా పోషించుకుంటారని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేశ్ ప్రశ్నించారు. వారంరోజుల్లోగా వేతనాలు చెల్లించకుంటే నిరవధిక సమ్మె చేస్తామని పేర్కొన్నారు. ఓదమ్మ, పద్మ, ప్రమీల, లక్ష్మి, శ్రీకాంత్, చంద్రయ్య, శ్రావణ్, శ్రీను, అనసూయ ఉన్నారు.

30న ఆలయ హుండీ లెక్కింపు

ధర్మారం: మండలంలోని ఖిలావనపర్తి శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో 30న హుండీ లెక్కింపు ఉంటుందని ఆలయ ఈవో కాంతారావు తెలిపారు. హుండీ లెక్కింపునకు భక్తులు హాజరుకావాలని ఆయన కోరారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి


సుల్తానాబాద్: నివాళి అర్పిస్తున్న చైర్‌పర్సన్ సునీత


కోల్‌సిటీ: నివాళి అర్పిస్తున్న మేయర్


మంథని: నివాళి అర్పిస్తున్న చైర్‌పర్సన్ శైలజ

సుల్తానాబాద్: ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి మున్సిపల్ కార్యాలయం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పూసాల రోడ్డులో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి నిర్వహించారు.
గోదావరిఖనిటౌన్: ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ జయంతి సందర్భంగా పట్టణంలోని మార్కండేయ కాలనీలోని కొండా లక్ష్మణ్‌బాపూజీ విగ్రహం వద్ద రామగుండం కార్పొరేషన్ పద్మశాలీ సేవా సంఘం, పోపా, యువజన, మహిళా సంఘాల ఆధ్వర్యంలో నివాళి అర్పించారు.
మంథని: కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి మంథనిలో ఘనంగా నిర్వహించారు.
యైటింక్లయిన్‌కాలనీ: యైటింక్లయిన్‌కాలనీ పద్మశాలీ సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి, తెలంగాణ సాధన కోసం పోరాటం చేసిన గొప్ప యోధుడని బాపూజీ సేవలను కొనియాడారు.
కమాన్‌పూర్: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో, బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు.
కాల్వశ్రీరాంపూర్: మండల కేంద్రంలో బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.


ధర్మారం: పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో..

జూలపల్లి: మండలంలోని జూలపల్లి, కుమ్మరికుంట గ్రామాల్లో నివాళి అర్పించారు.

పెద్దపల్లిలో దాసరి గెలుపు ఖాయం


మాట్లాడుతున్న మ్యాడగోని శ్రీకాంత్‌గౌడ్

ఓదెల: పెద్దపల్లిలో దాసరి మనోహర్‌రెడ్డి గెలుపు ఖాయమని టీఆర్‌ఎస్వీ మండల యూత్ అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. ఓదెలలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో తాగునీరు, సాగునీరు, రోడ్లు, రైతువేదికలు లాంటి అభివృద్ధి పనులు చేశారని, ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి పనులను ఇంటింటా ప్రచారం చేస్తామన్నారు. రాష్ట్రంలో హరితమిత్ర అవార్డు కైవసం చేసుకున్న ఘనత ఎమ్మెల్యే దాసరికి దక్కిందన్నారు. కార్యక్రమంలో గట్టు మహేశ్, మ్యాకల శివకుమార్, నాయకులు పులుగు కృష్ణారెడ్డి, ఆరెల్లి కుమార్, ఆళ్ల మనోహర్‌రెడ్డి, బొమ్మక నరేశ్, బాలకృష్ణ రమేశ్, మహేశ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన


అభినందిస్తున్న ప్రిన్సిపాల్ శ్రీధర్‌రెడ్డి

రామగిరి: జేఎన్టీయూ కళాశాలలో నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థులను బుధవారం ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్‌రెడ్డి అభినందించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నూతన ఓటర్లు, యువతకు ఓటుహక్కుపై అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతో జిల్లావ్యాప్తంగా భవిష్యత్ ఓటర్లు–యువ ఓటర్లు అనే అంశంపై పద్యాలు, పాటల పోటీలు, స్కిట్‌లు నిర్వహించగా కళాశాలకు చెందిన విద్యార్థులు సోమారెడ్డి నితీశ్‌రెడ్డి, మాదారపు అఖిల్, ఎజ్జు విన్సీలు ప్రథమ బహుమతి సాధించారు. కాగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్నారు.

‘వివేక్ పార్టీ మారుతున్నారనే పుకార్లను నమ్మొద్దు’


మాట్లాడుతున్న సూర్యనారాయణ

ధర్మారం: పెద్దపల్లి మాజీ ఎంపీ బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు వివేక్ పార్టీ మారుతున్నాడనే పుకార్లను నమ్మొద్దని బీజేపీ దళితమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కాడే సూర్యనారాయణ అన్నారు. ధర్మారంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం కోసం వివేక్ పాటుపడుతుంటే ఓర్వలేకనే ఇలాంటి పుకార్లు చేయటం సరికాదన్నారు. ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మెడవేని శ్రీనివాస్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సందనవేని లక్ష్మణ్, నాయకులు ఎల్లాల మహేందర్‌రెడ్డి, గుమ్ముల తిరుపతి, సుకంటి తిరుపతిరెడ్డి, లక్ష్మీరాజం, ప్రశాంత్ పాల్గొన్నారు.

రామగుండం ఎమ్మెల్యేగా యువతకు అవకాశం ఇవ్వండి


ప్రచారం ప్రారంభిస్తున్న రఘుబాబు

ఫెర్టిలైజర్‌సిటీ: యువత రాజకీయాల్లోకి రావాలని, యువతతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని కాంపల్లి రఘుబాబు అన్నారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు బుధవారం గౌతమినగర్ అభయాంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి ప్రచారం ప్రారంభించారు.

లక్ష్మణ్‌కుమార్‌ను అడ్డుకున్న బీఆర్‌ఎస్ నాయకులు


లక్ష్మణ్‌కుమార్‌ను ప్రశ్నిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

ధర్మారం: నందిమేడారం ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకుడి దర్శనానికి బుధవారం రాత్రి జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్ వెళ్లగా బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు అడ్డుకున్నారు. లక్ష్మణ్‌కుమార్ వినాయకుడి మంటపానికి చేరుకోగానే బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన ఇద్దరు యువకులు అక్కడకు వెళ్లి ఆయనతో వాగ్వాదానికి దిగారు. జెడ్పీచైర్మన్‌గా ఉన్న సమయంలో ఎస్సీలకు 6 ఎకరాల కట్ట కింది భూమిని గౌడ కులానికి చెందిన వ్యక్తికి పట్టా చేయించి దళితులకు అన్యాయం చేశారని, ఇప్పుడు మళ్లీ ఎందుకు వచ్చారని నిలదీశారు. తాను అన్యాయం చేస్తే మంత్రిగా కొనసాగుతున్న ఈశ్వర్ ఎందుకు న్యాయం చేయలేదని లక్ష్మణ్‌కుమార్ వారితో వాగ్వాదానికి దిగారు. చివరికి దర్శనం చేసుకోకుండానే లక్ష్మణ్‌కుమార్ అక్కడి నుంచి వెళ్లిపోయారు.

శాంతినగర్‌లో రాస్తారోకో


రాస్తారోకో చేస్తున్న కాలనీవాసులు

పెద్దపల్లి రూరల్: పట్టణంలోని శాంతినగర్‌లో వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేసేందుకు వెళ్తున్న భక్తులు టపాసులు పేల్చారంటూ కానిస్టేబుల్ అభ్యంతరం చెప్పడంతో మొదలైన వివాదం చిలికి చిలికి గాలివానగా మారి రాజీవ్ రోడ్డుపై రాస్తారోకో చేసేందుకు దారితీసింది. పోలీస్ కానిస్టేబుల్ బైక్ తాళం చెవిని ఎవరో తీశారంటూ పోలీసులు విగ్రహ నిమజ్జనాన్ని ఆపివేయడంతో మహిళలంతా రోడ్డెక్కారు. దీంతో పోలీసులు వచ్చి నిమజ్జనానికి అనుమతి ఇవ్వడంతో రాస్తారోకో విరమించి ముందుకు సాగారు.

టెట్‌లో జిల్లా టాపర్ రమ్య



యైటింక్లయిన్‌కాలనీ: పట్టణంలోని పోతనకాలనీకి చెందిన నేదురు రమ్య బుధవారం విడుదల చేసిన టెట్ పేపర్–1లో 150 మార్కులకు 131 మార్కులు సాధించి జిల్లా టాపర్‌గా నిలిచింది.

ఈవీఎంలపై అవగాహన ఉండాలి

సుల్తానాబాద్‌రూరల్: రానున్న ఎన్నికల్లో ఓటు వేసేందుకు ఉపయోగించే ఈవీఎంలపై అవగాహన ఉండాలని ఎంపీపీ బాలాజీరావు అన్నారు. సుల్తానాబాద్ మండలం సుద్దాల గ్రామంలో ఈవీఎం, వీవీప్యాట్ ద్వారా ఓటు వేయడంపై అవగాహన రథం ద్వారా గ్రామస్తులకు బుధవారం అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు. జెడ్పీటీసీ స్వరూప, ఎంపీడీవో శశికళ, ఎంపీవో ఫయాజ్ అలీ ఉన్నారు.

కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

సుల్తానాబాద్: మున్సిపల్ కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో కార్మికులకు స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రి వైద్య బృందం చికిత్సలు అందించింది. అనంతరం మందులు పంపిణీ చేశారు. కమిషనర్ మల్లికార్జున్, డాక్టర్ మహేందర్ పాల్గొన్నారు. కమిషనర్ మల్లికార్జున్ ఫ్రీడమ్ ఫైటర్ల డే లో భాగంగా సిబ్బందితో కలసి స్థానిక నెహ్రూ విగ్రహం వద్ద స్వచ్ఛ సర్వేక్షన్ నిర్వహించారు.

ఉచిత వైద్య శిబిరం

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం తుర్కలమద్దికుంట గ్రామంలో బుధవారం వికాసతరంగిణి ఆధ్వర్యంలో మహిళలకు గైనకాలజీ సమస్యలపై ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వికాస తరంగిణి సభ్యులు డాక్టర్ వెంకటేశ్వర్‌రావు, సర్పంచ్ జయప్రద ఉన్నారు.